



# కరపత్రం

SINCE 2014

శనివారం జూలై 12 2025 | సంపుటి :0 | సంచిక :267 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:
అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చాక ప్రపంచం పూర్తిగా మారిందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ తాజ్‌కృష్ణలో నిర్వహించిన అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అమెరికాతో తెలుగు ప్రజలకు స్నేహపూర్వక బంధం ఎంతో బలమైందన్నారు. అమెరికాలో తెలుగు భాష వేగంగా వృద్ధి చెందుతోందని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా 200 అమెరికా కంపెనీలు పనిచేస్తున్నాయని తెలిపారు. అమెరికా-తెలంగాణ మధ్య వాణిజ్య బంధాల మెరుగుదలకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు అమెరికన్ల మద్దతు కావాలని కోరారు.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- » రోహిత వేములను అడ్డుకున్న వారికి అందలం
- » బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- » దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- » ఢిల్లీలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



2 లో

న్యూఢిల్లీ,జూలై11:
హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు.




## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్

తిరుమల,జూలై11:
టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

2 లో




## కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

- » కిడ్నీలు పనిచేయని వారు 9మంది
- » హెల్త్ బులిటెన్ విడుదల చేసిన నిమ్స్

హైదరాబాద్,జూలై11:
కల్తీకల్లు కారణంగా చికిత్స పొందుతున్న బాధితుల హెల్త్ బులిటెన్‌ను నిమ్స్ వైద్యులు విడుదల చేశారు. చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితులు సంఖ్య పెరుగుతోందని.. కిడ్నీ పనిచేయని వారి సంఖ్య 9 మందికి చేరిందని తెలిపారు.

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

- ■ కేబినేట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- ■ కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- ■ విమర్శలు గుప్పించిన మాజీమంత్రి



హైదరాబాద్,జూలై11:
కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసార్లు కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు.

మిగతాది 2లో

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

### - రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి

హైదరాబాద్,జులై 11:
బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు.



మిగతాది 2లో

## బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

- నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు
- కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా



హైదరాబాద్,జులై 11:
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు.

మిగతాది 2లో

## ఎమ్మెల్యే రాజాసింగ్ ఏ పార్టీలోకి? ఆయనేమన్నారంటే?



హైదరాబాద్:
ఏ పార్టీలో చేరాలనే విషయంపై తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ లేదా కాంగ్రెస్ పార్టీలోకి తాను చేరుతున్నట్లు కొన్ని మీడియా ఛానళ్లలో ప్రచారం జరుగుతోందని.. అలాంటి తప్పుడు కథనాలను వ్యాప్తి చేయొద్దంటూ విజ్ఞప్తి చేసిన రాజాసింగ్.. కార్యకర్తలు, అభిమానులతో మాట్లాడి తదుపరి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు.కాగా, రాజీనామాపై మరోసారి స్పందించిన రాజాసింగ్.. పదవి, అధికారం కోసం రాజీనామా చేయలేదన్నారు. హిందుత్వ భావజాలంతో ప్రజలకు సేవ చేయాలనే బీజేపీలోకి చేరానని తెలిపారు. నా చివరి శ్వాస వరకు హిందుత్వం కోసమే పని చేస్తానని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక తీరును నిరసిస్తూ రాజాసింగ్ ఆ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఆయన రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం ఆమోదించారు.



2 లో

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- » హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- » హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటి సిఎం పవన్

హైదరాబాద్,జులై 11:
విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం జూలై 12 2025

# సంపాదకీయం

## చిత్తశుద్ధి లేని నిషేధం!



రాజ్యాంగంలోని మూడు వ్యవస్థల తాలూకు సమస్త యంత్రాంగం కొలువు తీరిన దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం మన విధాన నిర్ణేతల వైఫల్యాలకు నిదర్శనం. ఈ నెల 1 నుంచి కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై తిరగనివ్వబోమని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఏక్యూఎం) ఉత్తర్వులిచ్చింది. డీజిల్ వాహనాలు పదేళ్లకు మించి తిరుగుతున్నా, పెట్రోల్ వాహనాలు పదిహేనేళ్లకు మించి వినియోగిస్తున్నా వాటికి బంకుల్లో ఇంధన విక్రయాన్ని కమిషన్ నిషేధించింది. మొదట దీన్ని ఢిల్లీలో అమలుచేసి, దశలవారీగా జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సీఆర్) అంతటికీ విస్తరిస్తామని తెలిపింది. అందుకనుగుణంగా ఈ నెల 1న చర్యలు మొదలయ్యాయి కూడా. తొలిరోజు కాలం చెల్లిన 80 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 450 వాహనాలకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలను నిరాకరించారు. అసలు ఆ బాపతు వాహనాలు బంకుల్లో ప్రవేశించిన క్షణాల్లోనే 'మీది కాలం చెల్లిన వాహనం. ఇక్కడ ఇంధన విక్రయాలు జరపరు' అంటూ మైకులు ఉరమటంతో జనం విస్తుపోయారు. కానీ రెండో రోజుకల్లా నిషేధం నీరుగారింది. కేవలం ఏడంటే ఏడే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మూడోరోజుకల్లా అదీ లేదు. మొదటి రెండు రోజులూ నిషేధం అమలు చేసినా ఇప్పటికీ చాలామంది వాహన యజమానులకు దానిపై అవగాహన లేదంటే ప్రభుత్వ ప్రచారం ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. నిబంధన అమలును నిలిపేయాలని ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం సీఏక్యూఎంను కోరటంతో అది అంగీకరించింది. వచ్చే నవంబర్ 1 నుంచి ఈ నిషేధం అమలవుతుందని తాజాగా ప్రకటించింది. ఎన్నేళ్ల నుంచి వాహనం వాడుతున్నారో తేల్చటానికి అనువైన డిజిటల్ ఆధారిత కెమెరాలు, సెన్సర్లు, స్పీకర్లు చాలాచోట్ల సరిగా లేవనీ, అందువల్లే ఈ వాయిదా అత్యవసరమనీ సీఏక్యూఎంకు రాసిన లేఖలో ప్రభుత్వం తెలిపింది. ఢిల్లీ కాలుష్యానికి కేవలం కాలం చెల్లిన వాహనాలే కారణమా... కాలుష్యంలో వాటి వాటాయే అధికమా అని ప్రశ్నిస్తున్నవారు లేకపోలేదు. ఆ విచికిత్స మాట అటుంచి, ఏ చట్టమైనా మన దేశంలో ఎలా విఫలమవుతుందో చెప్పటానికి కేవలం ఈ రెండు రోజుల నిషేధమే రుజువు. నిషేధం మొదలయ్యాక పెద్దయెత్తున నిరసనలు పెల్లుబికాయి. ఇక చేసేది లేక ఆదరా బాదరాగా ఢిల్లీ ప్రభుత్వం సీఏక్యూఎంను ఆశ్రయించటం, అది వెంటనే అంగీకరించటం పూర్తయింది. కాలం చెల్లిన వాహనాలను నిలిపేయాలన్నది ఇప్పటి ఆలోచన కాదు. 2018లో సుప్రీంకోర్టే ఒక తీర్పులో ఈ సూచన చేసింది. దాన్ని అమలు చేస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారిక అంచనా ప్రకారం, ఢిల్లీలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య 60 లక్షలు! ఢిల్లీలోని అయిదు ప్రాంతాలు%–% గురుగ్రాం, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతంబుద్ధ నగర్, సోనిపట్‌లలో వాహనాల తాకిడి అధికమని ఆ అంచనా చెబుతోంది. రాజధాని నగరంలో వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఇంతవరకూ అమలు చేసిన ఏ విధా నమూ విజయవంతమైన దాఖలా కనబడలేదు సరిగదా... మొన్న మార్చిలో విడుదలైన గత ఏడాది ప్రపంచ వాయు కాలుష్య నివేదిక ప్రపంచంలోని కాలుష్య నగరాల్లో ఢిల్లీది రెండో స్థానమని ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన మార్గదర్శకాల ఆధారంగా రూపొందిన ఈ నివేదిక ఢిల్లీ వాతావరణంలో సాధారణ స్థాయికన్నా 21 రెట్లు అధికంగా సూక్ష్మ ధూళి కణాలున్నాయని తేల్చింది. ఇంకా విషాదమేమంటే, అంతకు ముందు ఏడాది కన్నా 2024లో ఈ కాలుష్యం 6 శాతం పెరిగింది. ఢిల్లీలో సాధారణంగా ప్రతి యేటా నవంబర్ నెలకల్లా వాయు కాలుష్యం గురించిన చర్చ మొదలవుతుంది. అప్పటికల్లా శీతగాలుల తాకిడి మొదలై వాతావరణంలో కాలుష్యం నిలకడగా ఉండిపోతుంది. ఈసారి రెండు రోజుల నిషేధం ప్రహసనం వల్ల ముందే ఆ చర్చ ప్రారంభమైంది. ఏ విధానమైనా అమలు చేసేముందు దాని అమలుకు సంబంధించిన మౌలిక సదుపాయా లెలా ఉన్నాయో ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి. ఒక్క మానెసర్ ప్రాంతంలోని ఒక కేంద్రం తప్ప ఢిల్లీ మొత్తంలో ఎక్కడా ప్రామాణికమైన కేంద్రాలు లేవని నిపుణులు చెబుతున్నారు. కేవలం ప్రైవేటు కార్లకే నిబంధనలు వర్తిస్తాయన్నట్టు రవాణా విభాగం ప్రవర్తించింది. ప్రజారవాణా బస్సులు మొదలుకొని వాణిజ్య వాహనాల వరకూ అనేకం ఢిల్లీ కాలుష్యాన్ని అపారంగా పెంచు తున్నాయి. తాజా నిషేధం వాటి జోలికి పోలేదు. ఇక కాలుష్యంలో టూవీలర్‌ల వాటా దాదాపు 25 శాతం. అసలు వాహనం మోడల్‌ని బట్టి దాన్ని కాలం చెల్లిన వాహనంగా వర్గీకరించటం అశాస్త్రీయం. వాహనాన్ని అరుదుగా వాడేవారుండొచ్చు, అతి జాగ్రత్తలు తీసుకునే వారుండొచ్చు. అటువంటివి కాలం చెల్లినవి ఎలా అవుతాయి? వాహనం సాంకేతికంగా తగిన ఫిట్‌నెస్ కలిగివుందా లేదా అనేది చూస్తే వేరుగా వుండేది. అన్నిటికన్నా ముఖ్యం %–% ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపర్చటం, నగరంలోని నలు మూలలకూ అన్ని సమయాల్లో విస్తృతంగా బస్సు సదుపాయం కల్పించటం. బస్సు కోసం రోడ్లపై గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకపోతే ఎవరైనా తడిసి మోపెడయ్యే సొంత వాహనం కోసం ఎందుకు ఎగబడతారు? వాహనాలు నానాటికీ పెరుగుతున్నాయంటే అది పాలకుల వైఫల్య పర్యవసానం. ఆ సంగతలా ఉంచి అసలు కాలం చెల్లిన వాహనాలను ఏం చేయదల్చుకున్నారు? వాటిని వదిలించుకోవటానికి ఏం ఆలోచించారు? సమస్యలు ఇన్నివున్నప్పుడు ఈ మొక్కుబడి నిషేధాల వల్ల ప్రయోజనం ఏమిటి?

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

మొదటిపేజీ తరువాయి
దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు– పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు. శ్రీవారి సేవలో నిజమైన భక్తి, నిబద్ధతతో పనిచేసే వారికే అవకాశం కల్పించాలంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు

# మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

మొదటిపేజీ తరువాయి
50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ–ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ–ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ–ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్–3 విషయంలో ఉమా భారతి, గడ్కరీని కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్–3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు– కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ–ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్టులని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్టులను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ–ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

మొదటిపేజీ తరువాయి
అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు– చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ వివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్‌నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం' అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్–9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్నందున భాజపా అనుకుంటే ఒకే ఒక్క నిమిషంలో రాజ్యాంగ సవరణ చేసి ఇవ్వగలదు.. కానీ ఇవ్వడం లేదు. దోషమంతా కాంగ్రెస్‌పై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారేమోనని, అయితే దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.

# బిసి రిజర్వేషన్లతో నీకేం సంబంధం

మొదటిపేజీ తరువాయి
అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు కవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం
ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీ నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన హామీని నిలబెట్టు–కుందని చెప్పారు. బీసీల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నట్టు– చెప్పారు.

# కల్తీకల్లు బాధితుల్లో కిడ్నీ పేషెంట్లు

మొదటిపేజీ తరువాయి
మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సి పరిస్థితి ఉన్నట్లు– వెల్లడించారు. చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యంగా నిలకడగా ఉన్నట్లు– వైద్యులు వెల్లడించారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్లో ఉంచి చికిత్స అందిస్తున్నామని బులిటెన్లో పేర్కొన్నారు. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితుల సంఖ్య 44కి చేరింది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు– తెలంగాణ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని(గురువారం) తెలిపారు. ప్రస్తుతం నిమ్స్‌లో 31 మంది, గాంధీ ఆస్పత్రిలో ఆరుగురు చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో మరో ఏడుగురికి చికిత్స అందిస్తున్నట్లు– చెప్పారు. మంగళవారం కూకట్‌పల్లి పరిధిలోని పలు కల్లు కాంపౌండ్‌లలో కల్తీకల్లు తాగి పలువురు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే.

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

మొదటిపేజీ తరువాయి
2016లో యూనివర్శిటీ– యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ– వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ– సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు–ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ– నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన
రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు ఢిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు– అయన వ్యాఖ్యానించారు.

# సర్వే నంబర్ 307,308 పరిరక్షణ పై ప్రభుత్వ చర్యలు శుభపరిణం

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.

**కుత్బుల్లాపూర్, జులై 11 కరపత్రం ప్రతినిధి**



గాజులరామారం లోని సర్వే నంబర్ 307,308 లలో ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని గత కొద్దీ సంవత్సరాలుగా సిపిఐ చేస్తున్న పోరాట ఫలితంగా శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ అధికారులు ఆ స్థలం పరిరక్షణ కొరకు బడ్జెట్ కేటాయించడం శుభపరిణామమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. ఇప్పటికైన స్థానిక అధికారులు పేద ప్రజలు కబ్జాదారుల చేతిలో మోసపోకుండా చర్యలు చేపట్టాలని శుక్రవారం పత్రిక ప్రకటనలో ఉమా మహేష్ పేర్కొన్నారు. అలాగే 326, 342 సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చర్యను స్వాగతిస్తున్నామని అన్నారు...

# సిపిఎం పార్టీ శిక్షణ తరగతులు జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు



**జనగాం జూలై కరపత్రం ప్రతినిధి**

జనగాం జిల్లా రఘునాథ్ పల్లి మండలం సిపిఎం పార్టీ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కుర్చపల్లి గ్రామంలో శనివారం జరగనున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు తెలిపారు. కులం మతం మతోన్మా ద ప్రమాదం–ప్రతిఘటన అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి క్లాస్ బోధించారు. ఈ క్లాసులకు పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. కాసుల ప్రారంభ సూచిక గా సిపిఎం జండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు కాసాని వెంకన్న చేశారు. ఈ క్లాసులలో పార్టీ మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య మంచాల మల్లేష్ మైలారపు వెంకటేశ్వర్లు సాగ యాదగిరి ఇంజా వెంకటస్వామి పొదల లవ కుమార్ సీనియర్ నాయకులు భీమగొని చంద్రయ్య శాగ యాదగిరి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు వారాల రాజు పులిగిల్ల రాజు తోటకూరి నరేష్ పులిగిల్ల నరేష్ గ్రామ సీనియర్ నాయకులు తోకల ఉప్పలయ్య వివిధ గ్రామాల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

– పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీలో గుర్తింపు ఉంటుంది

**కుత్బుల్లాపూర్, జూలై 11 కరపత్రం ప్రతినిధి**



పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనా శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో జరిగిన మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ బస్వరాజ్ సారయ్య, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్ణయాలు, పార్టీ బలోపేత అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చసిన ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారికి తగిన పదవులు ఇస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నియోజవర్గల ఇంచార్జ్ లు,అబ్సర్వర్స్ పారిజాత నర్సింహా రెడ్డి,దుర్గం భాస్కర్,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# తప్పిపోయిన బాలికను తిరిగి తల్లిదండ్రులకు అప్పజెప్పిన సుబేదారి పోలీసులు

**కరపత్రం ప్రతినిధి రాష్ట్ర ప్రతినిధి, జూలై 11**



తాడిచర్ల మండలం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కి చెందిన ఉల్లిగంటి. సంపత్ కుమార్తె అయిన శ్రీ నిత్య 9 సంవత్సరాలు హనుమకొండ హంటర్ రోడ్ లో గల TGSURS సోషల్ వెల్ఫేర్ లో 5వ తరగతి చదువుతుంది. శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో హాస్టల్లో నుండి శ్రీ నిత్య అకస్మాత్తుగా బయటికి వెళ్లిపోయింది. ఇదే హాస్టల్లో విధులు నిర్వహించే జూనియర్ అసిస్టెంట్ అయిన బైరి ఉమా పాప లేదని తెలిసి ఎంత వెతికినా.. కనిపించే పోయేసరికి సుబేదారి ఇన్స్పెక్టర్ అయినా రంజిత్ కుమార్ కి తెలుపగా.., తన సిబ్బందితో కలిసి సి సి కెమెరాలు పరిశీలించగా పద్మాక్షమ్మ గుట్ట దగ్గర ఉందని తెలుసుకుని, శ్రీ నిత్య ను పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ తల్లిదండ్రులకు అప్పగించారు.

# మరోసారి రెండో స్థానంలో నిలిచి హ్యాట్రిక్ సాధించిన గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి

**గజ్వేల్, జూలై 11,కరపత్రం ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం అందించే కాయకల్ప అవార్డులలో సిద్దిపేట జిల్లాకు చక్కని గుర్తింపు లభించింది. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులకు రాష్ట్రస్థాయిలో పోటీ నిర్వహించగా బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి ప్రథమ స్థానంలో నిలువగా, గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రెండవ స్థానంలో నిలిచింది. జిల్లా నుండి గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్, నంగునూరు, చేర్యాల ఏరియా ఆసుపత్రులు కాయకల్ప అవార్డులకు పోటీపడ్డాయి. వీటిలో గజ్వేల్ ఏరియా ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో రెండో స్థానంలో నిలిచి రూ. 10 లక్షల కాయకల్ప నగదు అవార్డు గెలుచుకుంది. ఆసుపత్రుల నిర్వహణ, ఇన్ఫెక్షన్ నియంత్రణ, వైద్య సేవల పెంపు, పరిశుభ్రత, బయో వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణలో మేలైన సేవలను పెంపొందింప చేయడానికి స్వచ్ఛభారత్ లో భాగంగా కాయకల్ప అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం నగదు అవార్డులను జిల్లా ఆరోగ్య సొసైటీలకు అందిస్తుంది. జిల్లాలో గజ్వేల్ ఏరియా ఆసుపత్రికి రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతి రూ. 10 లక్షలు, దుబ్బాక ఏరియా ఆసుపత్రికి ప్రోత్సాహక బహుమతి రూ. లక్ష, ఈకో ఫ్రెండ్లీ అవార్డు కింద అయిదు లక్షల నగదు అవార్డు లభించింది. అలాగే హుస్నాబాద్ ఏరియా ఆసుపత్రికి ప్రోత్సాహక బహుమతి కింద రూ. లక్ష నగదు అవార్డు లభించిందని సిద్దిపేట డిసిహెచ్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు. జిల్లాలో మూడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులు కాయకల్ప అవార్డులు సాధించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, వైద్యులు సిబ్బంది అందిస్తున్న సేవలకు ఈ అవార్డులే ఉదాహరణగా నిలిచాయన్నారు. కాయకల్ప అవార్డుల ప్రోత్సాహంతో జిల్లాలో ఆసుపత్రుల పనితీరును మరింత మెరుగుపరుస్తామని ఈ సందర్భంగా సిద్దిపేట డి సి హెచ్ జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ తెలిపారు.

# బీసీ బిల్లుకు...

## పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలి

– 42 శాతం బీసీ రిజర్వేషన్ పై కేబినెట్ నిర్ణయం ఎమ్మెల్సీ కవిత విజయం
– రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



**గజ్వేల్ జూలై 11, కరపత్రం ప్రతినిధి**

42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం ఎమ్మెల్సీ కవిత, బీసీ యునైటెడ్ ఫ్రంట్ విజయమని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అయితే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో రాష్ట్రంలోని బీసీ సంఘాలు సంఘటితమై ఉద్యమించగా, కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పలేదని స్పష్టం చేశారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకటించి రాష్ట్రంలో అధికారంలో చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి అనంతరం హామీ అమలులో నిర్లక్ష్యం చేయడంతో ఆందోళన బాట పట్టినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ చట్ట సవరణతో పూర్తి న్యాయం జరగదని, ఆర్డినెన్స్ తో ప్రయోజనం ఉండదని అన్నారు. రిజర్వేషన్ పెంపుకు సంబంధించి పంచాయతీ రాజ్ చట్టం 2018 సవరణకు ఆర్డినెన్స్ తెస్తూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం కాకుండా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తూ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందుకు తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని, అవసరమైన పక్షంలో ప్రధాని మోడీ, రాష్ట్రపతిలను కలిసేందుకు అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని సూచించారు. తద్వారా మాత్రమే అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాలకు విద్యా, ఉద్యోగ తదితర రంగాల్లో న్యాయం జరుగుతుందని వివరించారు. కాగా ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం వస్తుండడంతో జూలై 17న తలపెట్టిన రైలు రోకో కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత సూచనల మేరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ ప్రకటించారు.

# 40వ రోజుకు చేరిన "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమం


- విజయవంతంగా కోనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక
- ప్రతి ఒక్కరు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి
- సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి
- ఫ్రైడే డ్రైడే ఒక మంచి కార్యక్రమం
- పారిశుధ్య కార్మికులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించిన వైద్య నిపుణుల బృందం
- కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాల్ కమీషనర్ ఎ.వాణి

**మహేశ్వరం కరపత్రం ప్రతినిధి**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళిక " ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో భాగంగా 40వ రోజు తుక్కుగూడ పురపాలక సంఘం పరిధిలోని 8వార్డులో తడిచెత్త, పొడిచెత్త వేరు చేయుట గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి పురపాలక సంఘ వాహనాలకు అందజేయాలని తెలియజేశారు. మరియు " FRY DAY DRY DAY " కార్యక్రమం నిర్వహించి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పూల మొక్కల కుండీలలో నీరు నిల్వ ఉండకుండ, ప్లాస్టిక్ డబ్బాలలో నీరు నిల్వకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆరోగ్య రీత్యా, వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణుల బృందం ద్వారా పారిశుధ్య కార్మికులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ వంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ ఎ.వాణి, ఆర్ఐ మల్లేష్, సీనియర్ అసిస్టెంట్ స్పూర్తి , డాక్టర్ స్వరూప, వెంకట్ రఘవ, వామన గౌడ్, ఎన్.సత్య దేవి పిఎచ్ఎం, క్రిష్ణయ్య ఎచ్ఇఓ, సుజాత ఎఎన్ఎం మరియు ఆశా వర్కర్స్ , సానిటేషన్ ఇంఛార్జ్ కె. శ్రీహరి, 7వ వార్డు ఆఫీసర్ ఆర్.సరిత, వార్డు అధికారులు , మెప్మా సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు , బిల్ కలెక్టర్స్ , సానిటేషన్ జవాన్స్ మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రా రెడ్డి 34 వ వర్ధంతి వేడుకలు..



**కుత్బుల్లాపూర్, జులై 11 కరపత్రం ప్రతినిధి**

బిజెపి సీనియర్ నాయకుడు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 34వ వర్ధంతి వేడుకలు శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని పలు డివిజన్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వాజ్పాయ్ నగర్, చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లలో బీజేపీ సీనియర్ నాయకులు స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి 34 వ వర్ధంతి సందర్భంగా బస్తీ వాసులు, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి చంద్రారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పలు బస్తీల స్థాపనలో ఆయన చేసిన సేవలను బస్తీ వాసులతో కలిసి నెమరు వేసుకున్నారు. పలు బస్తీల స్థాపనలో స్వర్గీయ చెరుకుపల్లి చంద్రారెడ్డి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డా.ఎస్.మల్లారెడ్డి ,శేఖర్ యాదవ్,ఎం. ఎస్.వాసు, డివిజన్ అధ్యక్షులు రాజు, కట్ట కుమార్, రాజేష్,కేశవ్ యాదవ్, సంజీవ్ రెడ్డి, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, చిత్తారి, ప్రభాకర్ రెడ్డి, చక్రి, యేసు, రెడ్డి, సురేష్ రెడ్డి, జాకీ, అంజయ్య, వీరేశం, సింహాద్రి, వనజ, లక్ష్మి, కృష్ణ రెడ్డి, రమేష్, కోటేశ్వర్ రావు, వెంకటేష్, శ్రీను ముదిరాజ్, నందు గౌడ్, శ్రావణ్ గౌడ్, సందీప్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, నాగ శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, సుధీర్ రెడ్డి, నాగదీప్ గౌడ్, సురేష్, అర్జున్ ముదిరాజ్, ప్రసాద్ శర్మ, పాపయ్య, మహేష్, వర్మ, శ్రవణ్, ఈశ్వర్, శ్యామ్, శివ, హేమంత్, వరుణ్, చిన్న తదితరులు పాల్గొన్నారు...



# అమ్మ'కు బోనాలు.. జగతికి భాగ్యాలు

– ఘనంగా బోనాలు పండుగ

మర్కుక్ జూలై 11,కరపత్రం ప్రతినిధి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మర్కుక్ గ్రామంలో ఎల్లమ్మ ముత్యాలమ్మ దుర్గమ్మ మహాకాలమ్మ అమ్మవారికి బోనాల పండుగను గ్రామస్తులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వివిధ కుల సంఘాలు బోనాలను డప్పువాయిద్యాల మధ్య ఊరేగించారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామస్తులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రతి ఏడాది పండుగ నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు



# విద్యార్థిని విద్యార్థులకి స్కూల్ యూనిఫామ్ షూస్ అందజేత

గజ్వేల్ జూలై 11, కరపత్రం ప్రతినిధి గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కుమారుడు జిల్లా కబడ్డీ అసోసియేట్ అధ్యక్షుడు ఎఫ్ ఎఫ్ యు సభ్యులు ఎన్ సి సంతోష్ జన్మదినం సందర్భంగా అహ్మదిపూర్ ఎస్సీ కాలనీలో పాఠశాలలో మాజీ మార్కెట్ కకమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా విద్యార్థిని విద్యార్థులకి స్కూల్ యూనిఫామ్ షూస్ అందచేయడం జరిగింది..ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద విద్యార్థుల సంక్షేమం కోసం దేశంలోనే మొట్ట మొదటిగా సన్న బియ్యం కార్యక్రమం ప్రవేశపెటీ కడుపునిండా భోజనం పెట్టిన ఘనత కేసీఆర్ దన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టడము జరిగింది అన్నారు.. శుక్రవారం యువ నాయకులు ఎన్ సి సంతోష్ జన్మదినము సందర్భంగా పేద విద్యార్థులకి యూనిఫామ్, షూస్ అందచేయడం సంతోషం అన్నారు.. ఇలాంటి మంచి కార్యక్రమలు మున్ముందు మరెన్నో చేయాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో అప్షన్ సభ్యులు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, ఎఫ్ ఎఫ్ యు నాయకులు అరిఫ్, వెంకటేష్, సతీష్, సంపత్, పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, బిక్షపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం జూలై 12 2025

# సీఎంఆర్ఎఫ్,కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచకుండా కౌశిక్ రెడ్డి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు..ప్రణవ్..

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ జూలై 11**

- చెక్కులు ఇవ్వకుండా పేద ప్రజలను ఇబ్బంది పెట్టడం కేసీఆర్ శిష్యరికమా?
- చెక్కుల విషయంలో ఇతర నియోజకవర్గాల్లో రాని సమస్య కౌశిక్ రెడ్డికి ఎందుకు వస్తుంది.
- అర్హులైన వారికి దఫల వారిగా ఇందిరమ్మ ఇళ్లు.లబ్ధిదారులకు అండగా ఉంటాం.
- 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధిని 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది.
- సోషల్ మీడియా మీద ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల సమస్యలపై లేదు.
- నేర చరిత్ర కలిగిన వ్యక్తి కౌశిక్ రెడ్డి.
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండండి.క్యాడర్ కు ప్రణవ్ సూచన.





కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలలలో చేసిన అభివృద్ధి బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉన్నప్పటికీ చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గంలో సుమారు 150 సీఎం చెక్కులు అందజేయనున్నామని అందులో భాగంగా హుజురాబాద్ మండలంలో 16 లక్షలకు పైచిలుకు విలువగల 39 చెక్కులను పంపిణీ చేశామని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ క్యాబినెట్లో ఆమోదించామని హుజురాబాద్ నియోజకవర్గం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,కమలాపూర్ మండలంలో గడువు ముగిసిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తూ లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని,గతంలో కూడా ఇదేవిధంగా గడువు ముగిసిన చెక్కులను మరల రీవాలిడేషన్ చేసి ఇచ్చారని,ఏడు నెలల క్రితం చెక్కులను ప్రభుత్వం అందిస్తే ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ఇదేనా కేసీఆర్ శిష్యరికం అని ప్రశ్నించారు.అంతలా ఇబ్బంది ఉంటే చెక్కులు పంచకుండా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేస్తారని అన్నారు.కళ్యాణ లక్ష్మి చెక్కుల విషయంలో అధికారులు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సోషల్ మీడియాలో రిల్స్ చేయడం మీద ఉన్న ప్రేమ ప్రజలపై లేదని అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ఇప్పటికే 3500 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేశామని,దఫలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేలా కేటాయిస్తామని,సాంకేతిక కారణాల వలన ఆగిన ఇళ్లను కూడా అందజేస్తామని,త్వరలో అసంపూర్తిగా నిర్మించి ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయించి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం స్కాంములకు,అవినీతి బెదిరింపులతోనే కాలం వెల్లదీశారని అన్నారు.గత పది సంవత్సరాలుగా తెలంగాణ వ్యాప్తంగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత నియోజకవర్గంలో సుమారు 3500 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని,అందుకే ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని అన్నారు.కౌశిక్ రెడ్డి పై కావాలని ఎవరు కేసులు పెట్టలేదని తాను చేసిన దౌర్జన్యాలతో పాటు తననడవడిక సరిగా లేదని కేసులు నమోదయాయని అన్నారు.నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ అవుతానని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టుకుంటున్నారని,ఏకే 47 గన్ అయి ప్రజలను చంపుతారా అని ఆయన ప్రశ్నించారు?.కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటి నుంచి ఇప్పుడు బీఆర్ఎస్ వరకు కౌశిక్ రెడ్డి ఆగడాలపై ఎన్నో కేసులు నమోదు అయ్యాయని,కౌశిక్ రెడ్డి చరిత్ర మొత్తం కేసులమయం అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు.ఎమ్మెల్యే పద్ధతి మార్చుకోకుంటే ఊళ్ళలో తిరగనివ్వమని హెచ్చరించారు.త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఇల్లందుకుంట మండల కేంద్రంలో చెక్కులు అందజేసిన ప్రణవ్..ఇల్లందుకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్దిదారులకు 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని,అర్హులైన అందరికి ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు.





## పాఠశాల విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి వీణవంక జూలై 11**
వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ టై బెల్ట్ ల పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రాగి జావా,మధ్యాహ్న భోజనం లాంటి అనేకరకాల వనరులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. గ్రామస్తులందరూ ఆలోచించి పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, అనిల్ కుమార్,విమల అంగన్వాడి టీచర్ శ్రీవాణి మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు నర్సమ్మ,తిరుమల తదితరులు పాల్గొన్నారు

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట జూలై 11**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట లోని శ్రీ బాల అభయాంజనేయ స్వామి దేవాలయం జమ్మికుంట నందు సుమారు 350 మందికి బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ చేసి సంజయ్ పుట్టినరోజు అర్చనలు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఈ రాష్ట్రానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఈ దేశానికి ఇంకా మరెన్నో ఎన్నో రకాల సేవలు అందించి దేశ ప్రజల రాష్ట్ర ప్రజల కరీంనగర్ జిల్లా ప్రజల మన్ననలు పొంది వారి యొక్క సేవలను పేద బడుగు బలహీన వర్గాల కోసం వినియోగించి వారు అత్యున్నత శిఖరాలను అవరోధించాలని కోరుకుంటూ ఈ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ఊడుగుల మహేందర్ మురికి మహేష్ బొజ్జ శరత్ కుమార్ రావుల మైపాల్ సిరియాల విజయ్ పటేల్ పట్టణ అధ్యక్షులు కొలకని రాజు మాజీ పట్టణ అధ్యక్షులు జీడిమల్లేష్ ఓబీసీ ఆకుల రాజేందర్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ బచ్చు శివన్న పోనగంటి రవికుమార్ ఆకుల పోచయ్య కొండ్లేనగేష్ ఇటికాల స్వరూప నిరుపరాణి

## అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ.





**కరపత్రం ప్రతినిధి వీణవంక జూలై 11**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రతి శుక్రవారం దాతల సహకారంతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ వారం 21 వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ చేసినవారు.కీర్తిశేషులు:కొలిపాక మల్లయ్య–లచ్చమ్మ జ్ఞాపకార్ధంవారి కుమారుడు– కోడలు.కొలిపాక కనుకయ్య–ఓదమ్మ దంపతులు.
గ్రామం: మల్లారెడ్డిపల్లి ,మండలం: వీణవంక, జిల్లా :కరీంనగర్.ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభూ వెలసిన శ్రీ పెద్దమ్మతల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుంది.పర్యావరణాన్ని రక్షించే దిశగా ఇక్కడ ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, డిస్పోజల్ గ్లాసులు గాని వాడకుండా మోదుగాకుల ఇస్తార్లలో భోజనం వడ్డిస్తూ పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేశారు.ఈ చక్కటి కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి మాకు సహకరించాలని కోరినారు.అనంతరం గణేష్ కళాబృందం వారి ఆధ్వర్యంలో రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ ,గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు కాంతాల సంపత్ రెడ్డి,బండారిమల్లయ్య,కర్రె రాజు, కర్రె స్వామి (యక్షగాన కళాకారుడు),కర్రె లింగయ్య,గుమ్మడి నర్సయ్య,గోనెల మొండయ్య,దూలం రాజయ్య,పాల్గొన్నారు.



## బీసీ బిల్లు రిజర్వేషన్ క్యాబినెట్ లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం..ప్రణవ్ .

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట జూలై 11**
- ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు.
- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు.

గురువారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని స్వాగతించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం అమలు చేస్తుందని,బీసీ అభివృద్ధికి,వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గానికి,ముఖ్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీహరి,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిర్ణయాల్లో రాజకీయ,విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందుకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం





**కరపత్రం ప్రతినిధి వేములవాడ జూలై 11**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1540 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా రాపల్లి శ్రీధర్ అందించిన సహకారంతో కేక్ కట్ చేసి ట్రస్టు సభ్యులు సంజయ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ లక్ష్మీగణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదానంతో పాటు కేకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా రాపెల్లి శ్రీధర్ లావణ్య దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదల అన్నదానానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు గాని సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు,మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, సగ్గు రాహుల్, రాపల్లి శ్రీధర్, నామాల శేఖర్, చిలివేరి బాబు, వెంకన్న, వాసం మల్లేష్ యాదవ్, జవ్వాజి రాజశేఖర్, కటకం శ్రీనివాస్ మెరుగు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## గార్డియన్ స్కూల్ లో ఎంఈఓ హేమలత విచారణ...!

- విచారణకు హాజరు కాని ఫిర్యాదుదారుడు.



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట : జూలై 11**
జమ్మికుంట పరిసర ప్రాంతంలో అతి తక్కువ ఫీజుతో ప్రైవేటు విద్యను అందిస్తున్న గార్డియన్ స్కూల్ పైన హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేసిన మడిపల్లి గ్రామానికి చెందిన యాకూబ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం మండల విద్యాధికారి హేమలత పాఠశాలకు విచారణ నిమిత్తం హాజరు కావడం జరిగింది. విచారణ కు హాజరైన మండల విద్యాధికారి పలుమార్లు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి పాఠశాలకు రమ్మనగా స్పందన లేకుండా పోయింది. దీంతో పాఠశాలకు సంబంధించి అన్ని రకాల వసతులను పరిశీలించి ఫిర్యాదు దారుడి కోసం ఒక గంట సమయం పాఠశాలలో వెచ్చించి విచారణ చేసి వెళ్లారు.